# ఉప్పట్లు

పూరంపూడి భాస్కరరావు

తోట అనే దెప్పుడూ బాగుంటుంది. అందులోను ఆతోట ఆ చాలా బాగుంటుంది. నాయుడు గారి పూరిగడ్డి బంగళాకూడా ఆ తోటలోనే ఉండటంవల్ల దానికి మరింత కళాకాంతులు వచ్చాయి. ఆ తోటలో పూలమొక్కలున్నాయి. ఫలజాతులున్నాయి! అన్నిటికంటె ఎక్కువగా ప్రతి సాయంత్రం ఆ చుట్టుపట్లకుటుంబాల ఆడపిల్లలందరూ నాయుడు గారికూతుళ్ళతో ఆడుకోటానికి వస్తారు.

తెలుగు పిల్లల్ని తల్చుకుంటేనే ఏదో సంగీతంవిన్నట్టుగా ఉంటుంది. అందులో ఆ పల్లెటూళ్లో అమాయికంగా ఆడపిల్లలు కేరింతాలు కొడుతుంటే నందనవనం అక్కడే ఉంది కాబోలుననిపించేది. ఆ తోటలో ఆడుకునేపిల్లల్లో ఈ అయిదారుగురు పిల్లలూ నాకూ బాగా జ్ఞాపకమున్నారు. వాళ్లొక్కొక్కరిలో ఒక్కొక్క ప్రత్యేకత, ఒక్కొక్క తెలుగుదనం కనిపిస్తుండేది. వాళ్లంతా చాలా చురుకైనవాళ్లు అంచేతే తెలివైనవాళ్లు. ఉత్తి మంచివాళ్లు. అంచేతే కొంచెం తెలివి తక్కువవాళ్లుకూడా. వాళ్లు లేతలేతపిల్లలు. వాళ్ళవి లేతలేత మనసులు.

రాజ్యం సుశీలా చక్కగా పాడతారు. సీత సుందరీ బాగా కథలు చెప్తారు. వాళ్లు జ్ఞాపకాస్తే ఎవరికైనా చెప్పాలని బుద్ధి పుడుతుంది. కాని, నిజానికి ఈనాటి ఆడపిల్లలు కొత్త అందాలు కొత్త చందాలు నేరుస్తూంటే కోలాటాలు, గుజ్జనగూళ్ళు, బొమ్మల పెళ్ళిళ్ళు, ఉండ్రాళ్ళతద్ది, అట్లతద్ది జ్ఞాపకం చేసుకోటం తెలివితక్కువేమోనని భయం కలుగుతుంది. ఆ ఆటలెంత బావుంటాయి.

ఆరోజు అట్లతద్ది.

ఆరోజున, అంటే అట్లతద్దినాడు, సుశీల ఇంకా ఆటలో చేరలేదు. సీత చేరనేచేరింది. తెల్లవారు జామునే చద్దిబువ్వ మీగడపెరుగూ తిన్న ఉత్సాహంలో, సుశీల అన్నం తినడం ఆలస్యమైనందుకు వాళ్లకి మా చెడ్డచిరాకెత్తింది. "రండర్రా పంటలు వేసుకుందాం—సుశీలఇంకా ఎంతసేపటి కొస్తుందో. ఈలోగా చంద్రుడు వెళ్లిపోతే." అంది సీత స్వంత కీచుగొంతుకతో ధీమాగా. "చంద్రుడు వెళ్లిపోడులే, వెన్నలే వెళ్లిపోతుంది" అన్నాను కిటికీలోంచి జడపట్టుకు ఒక్కలాగులాగి. "ఇదుగో — చూడు" అని ఒక్క కేకపెట్టి విదిలించుకుంది

ఇద్దరు ముగ్గురు కొత్తపిల్లల్తోసహా ఏడెనిమిదిమంది ఉప్పట్లు వెయ్యడం మొదలెట్టారు.

ఉప్పట్లు వేయడమంటే ముగ్గురు చేతులుపట్టుకుని ఒక్కసారిగా చప్పట్లువెయ్యాలి. యిద్దరు చేతులు తిరగవేసి ఒకళ్లు బోర్లవేస్తే అలా బోర్లవేసినవాళ్లు పండిపోతారు. అలాకాక ఇద్దరు బోర్లవేసి ఒకళ్లు తిరగవేస్తే ఆ తిరగవేసిన వాళ్లు పండిపోతారు. కాని అంతా చేతులు తిరగవేసినా అంతా బోర్లవేసినా ముగ్గుముగ్గే అని మళ్ళీ వేస్తారు. ముగ్గుముగ్గే అంటే వాళ్లభాషలో ముగ్గురూ ముగ్గురే అని కాబోలు. ఇలాపంటలు వేస్తుంటే ఒక్కొక్కరే పండిపోతారు. చివరికి ఇద్దరు మిగిలిపోయినప్పుడు పండిపోయినవాళ్లెవరైనావచ్చి వాళ్ళతో పంటలు వేస్తారు. అలా వచ్చినవాళ్ళనే ఒక్కొక్కప్పుడు 'అంబట్లో బుడగ' అంటారు. లేకపోతే 'ఆట్లో అరటిపండు' అనికూడా ఉంటారు. ఆ పంటలో మిగిలిపోయిన ఇద్దరిలో ఎవరో ఒకరు పండిపోతారు. కనక రెండోవాళ్ళు దొంగ అవుతారు.

ఇంతకీ ఉప్పట్లు వేసినప్పుడు సీత దొంగ అయింది. దొంగైనవాళ్ళను చూసి అంతా ఒక్కసారిగా నవ్వు

బాలగేయం:

# మధురగీతి

శ్రీమతి జంధ్యాల స్వర్ణకుమారి

భారతపిత బాపూజీ
భవ్యమూర్తి గురుదేవుని
సందర్శన మొనరింపగ
చనుదెంచిన సమయమ్మది.

మామిడాకు తోరణముల
మంగళమయశోభలతో
ప్రకృతికాంతదరహాస
ప్రభా విజయకేతనమా
శాంతికేతనమున సం
క్రాంతి సర్వథా వెలసెను.

అసంఖ్యాకులౌ అతిథుల
ఆగమన మ్మతిశయించె
జనానీక హృదయవీణ
జయగీత మ్మాలపించె.

శాంతమూర్తి బాపూజీ
సరోజినీసహితముగా
అరుగుదేర! ఎదురువచ్చి
గురుదేవుడు స్వాగతమిడె.

మహాత్మునికి మహాకవి న
మస్కార మ్మాచరించె
బాపూజీ విశ్వకవికి
ప్రతిప్రణామమ్ము జేసె.

కవిచంద్రుడు జాతిపితను
గాఢమ్ముగ కౌగిలించె
మహాకవిని బాపూ ప్రే
మాలింగన మాచరించె.

"సత్యం సౌందర్యాన్ని
శాంతం సౌజన్యాన్ని
కరుణం అనురాగాన్ని
గాఢంగా కౌగిలించె.

బాపూజీ విశ్వకవుల
భవ్యసమావేశమ్మది
రమణీయ మ్మాదృశ్యం
కమనీయ మ్మాకావ్యం."

అని మంజుల కంఠంతో
ఆలపించె 'మధురగీతి'
ప్రసిద్ధాంగ్ల కవయిత్రి
ప్రాచ్యదేశ కోకిలమ్మ.

బాపూజీ ఆమెను రవి
బాబుకు పరిచయముచేసె
"గురుదేవా! ఈమెయె నా
కూర్మితనయ ప్రజ్ఞావతి
సారస్వత రాజేశ్వరి
సర్వప్రియ సరోజిని!"

రవీంద్రకవి ప్రేమమీర
ప్రాచ్యఖండ కోయిల గనె
కవీంద్రునకు భక్తితోడ
కవయిత్రి కరాలు మోడ్చె.

అందం ఆనందానికి
ఆశీస్సులు ప్రసాదించె
వినయం విజ్ఞానానికి
వినమ్రమయై నిలుచుండెను.

సంగీతం సాహిత్యం
సత్యంతో మేలమాడె
కరుణమూర్తి చిరునవ్వుల
ధరాతలం పులకరించె.

అందరి మానసములలో
హర్షతరంగాలు పొంగె
జనసమూహ కరతాళ
ధ్వనుల దిక్కులెల్ల మ్రోగె.

పూర్వదిశారమారమణి
పుణ్య వదనపద్మంపై
అరుణారుణ బాలభాను
కిరణావళి ప్రసరించెను -
భరతమాత మణిమకుటం
భవ్యకాంతి ప్రభవించెను.

భారతీయ చరితంలో
స్వర్ణాక్షరసంయుతమై
నూత్నఘట్ట మేర్పడె ఆ
రత్నత్రయ రాజితమై!

తారు. సీతలాంటివాళ్ళు దొంగైతే చాలా ఉడుక్కుంటారు. కాగా సీత పంటలు మళ్ళీ వేద్దామని గోల చేసింది. రాజ్యంవాళ్ళు ఒప్పుకో లేదు. ఇంతలోకే కొత్తపిల్ల రవణమ్మ ముందుకొచ్చి నేను ఇంకో మాదిరిగా పంటలు వెయ్యడం చెప్తాను' అంది. చటుక్కున అందరూ ముందుకి వచ్చారు, సరదాపడి.

రవణమ్మ అందరినీ గుండ్రంగా సున్నాలాగ నుంచోపెట్టింది. అందరినీ చేతులు చాపమంది. వాళ్ళు 7 గురుమంది నుంచున్నారు. రాజ్యం, సుందరీ, రవణమ్మ, జానకి, సీత, వ్రజరాణీ, అమ్మణ్ణి. రవణమ్మ జానకిదగ్గిర మొదలుపెట్టి ఒక్కొక్క చేతిలోనే ఉడుం, తుడుం, తుతేల్, మతేల్, పాం, పడగ, లుట్మీ, లట్మీ, చల్, దెబ్బ అని కొట్టడం మొదలెట్టింది. దెబ్బ అనే సరికి మొదట వ్రజరాణి పండింది. నేను ఈ మాటలన్నీ ఒక్కసారి లెక్కపెట్టాను. 10 చేతుల కొక్క

## ★ ఉప్పెట్లు ★

క్కురు పండిపోతారు. దీన్నిబట్టి ఒకలెక్క కట్టాను. 7 గురుమంది ఉంటే, పంటలు వెయ్యడం మొదలు పెట్టినవాళ్ళకి నాలుగోవాళ్ళుగా నుంచున్నవాళ్లు, 8 మంది ఉంటే ఆరోవాళ్లుగా నుంచున్న వాళ్ళు దొంగ అవుతారు.

వెంటనేవెళ్ళి జానకిని సీతకి ఎడంవేపున నుంచోమన్నాను. పంటలు ఇంకా సగం అవుతూ ఉండగానే. అందుచేత సీత మళ్ళీ దొంగఅయింది. ఈసారి జానకిని చోటు మారుమనడం గమనించింది కనక నావంక గుడ్లురిమి చూసింది. పంటలు మళ్ళీ వెయ్యాలని పట్టుపట్టింది. నేనన్నానుకదా "మీరుఈప్రకారంగా పంటలు ఎన్నిమాట్లు వేసుకున్నా సరే, ఎవరిదగ్గర మొదలుపెడతారో చెబితే వెంటనే ఎవరు దొంగ అవుతారో నే చెబుతాను" అన్నాను.

"ఒహోహో! పేకముక్కల మేజిక్కు ఇక్కడకూడా చూపిస్తున్నావేమిటి?" అంది సీత. ఈలోగా ప్రజరాణి ముందుకొచ్చి "నేను ఇంకోమాదిరిగా పంటలు చెప్తానులే. మామూలుగా చేతులు పట్టండి" అంది. ఇదేమో కొత్తవిధంకాబోలనని కొంచెం వెనక్కు తగ్గాను.

"అంబళ్ల, కుంబళ్ల, కూచ్చి, మురమళ్ల, తాళ్ల, లవ్వాళ్ల, అక్కో, బిక్కో, లంక, రాజా—పంటా" అంది ప్రజరాణి రాజ్యం చేతులో కొట్టి.

"ఓస్ ఇదేనా? ఇదీ ఇందాకటి మాదిరే. ఈసారి సుందరిదొంగవుతుంది" అంటూండగానే.

"ఒరే రాజా వాళ్ళ నాయకో నివ్వవేమిరా" అంటూ లోపలనుంచి సుశీలవాళ్ళ అమ్మమ్మ వచ్చింది. చేతులూ మూతీ తుడుచుకుంటూ సుశీలకూడా ప్రవేశించింది. సూర్యోదయానికింకా గంట పొద్దుంది. ప్రతి అట్లతద్దికీ ఆకాటాడేందుకు పోయేవాడిని స్నేహితులతోపాటు క్రొద్దిగా దూలగుండ ముక్కలూ పల్లేరుకాయలు పట్టుకుని. ఆయేడు మాత్రం వీళ్ళ ఆటలదగ్గిర పహారా

> యజమాని:—నా సొరుగులో పెట్టిన పదిరూపాయలు పోయాయి. తాళం చెవులు నీ దగ్గిరా, నాదగ్గిరా తప్ప ఇంకెవరిదగ్గిరా లేవు. ఏమైపోయాయంటావ్?
>
> నౌకరు:—చెరో అయిదు రూపాయిలు వేసుకుని భర్తీ చేద్దాంలెండి. ఎందుకొచ్చిన అప్రతిష్ట?

జవానులా నుంచుండి పోవలసి వచ్చింది.

"ఎవళ్లో ఒహాళ్లు కూచోండర్రా. ఒక్కసారి 'వీని వీనిగుమ్మడిపండు' ఆడితే దొంగెవరో అదే తెలుస్తుంది." అంది అమ్మమ్మ.

"అమ్మమ్మా! అమ్మమ్మా! నేను కూచుంటానమ్మమ్మా" అని గారంగా సుశీల చెల్లెలు రాజ్యం పరుగెత్తుకెళ్ళి అమ్మమ్మవళ్లో చిన్నమ్మమ్మలాగా కూచ్చుంది.

అమ్మమ్మ ఎడంచేతో రాజ్యం కళ్ళు బాగామూసి పట్టుకుని "వీనీ వీనీ గుమ్మడిపండు వీని పేరెవ్వరూ" అని రాజ్యం కుడిచేతివేలిని సుశీల చేతికి తాకించింది. "అమ్మణ్ణే" అంది రాజ్యం. "అమ్మణ్ణే పారిపో" అని పాడి మళ్ళీ యథాప్రకారం "వీనీ వీని గుమ్మడిపండు వీనిపేరెవ్వరు" అని సుందరి చేతులో కొట్టింది. "రాణి" అని రాగం తీసింది రాజ్యం. "రాణీ పారిపో" అని మళ్ళీ సాగించింది. ఈ సారి వీనివీని గుమ్మడిపండు అనేప్పుడు చెయ్యి కొంచెం ఒడులు చేసింది అమ్మమ్మ "జానకి" అని చెప్పేసింది రాజ్యం


మీ బిడ్డ...

1, 3 సంవత్సరముల మధ్య, శాకాహారులైన మగ బిడ్డలలో, లివర వ్యాధులు సామాన్యముని, మా లెక్కలవల్ల తేలుచున్నది.

తరుచుగ అజీర్ణ వ్యాధులు, కడుపు ఉబ్బరము, చికాకు పడుట, కోపము, ఆకలి మందగించుట మొదలైన గుణములు లివర్ వ్యాధిని సూచించు లక్షణములు.

సకాలంలో జమ్మివారిని సలహా అడుగుడు.

జమ్మీస
# లివర్ క్యూర్

జమ్మి వెంకటరమణయ్య & సన్స్
జమ్మి బిల్డింగ్స్, మైలాపూర, మద్రాసు - 4.



బజారులో హడావిడిగా పోతున్న స్నేహితుణ్ణి నిలవేసి ఒక ఆసామీ "విన్నావు టోయ్," అన్నాడు.

"ఏమిటి స్వామీ!" అన్నాడు స్నేహితుడు.

"హార్నీ, ఇంకా తెలియ లేదన్న మాట."

"చెప్పవయ్యా చప్పున."

"ఏం లేదు. నిన్నరాత్రి మా యింట్లో దొంగపడ్డాడు. ఆ మట్టున వాణ్ణి పట్టుకుని ఎడా పెడా వాయించి 'నీకు బుద్ధుందా లేదా? దొంగతనం చెయ్యటం పాపమని తెలియదా? కష్టపడి పనిచేసి బతకాలిగాని, దొంగతనం చేస్తావా?' అమటా అని రెండు గంటలసేపు ఏకధమ్మున ఉపన్యాసం ఇచ్చాను."

"మంచిపని చేశావు. ఇక వాడికి జైలు శిక్షకూడా అనవసరం," అన్నాడు స్నేహితుడు వెళ్లిపోతూ.

"అఁ, జానకి అవుటు, జానకి అవుటు" అని కేకలు పెట్టారంతా.

ఆట మళ్లీ మొదటికొచ్చింది. జానకి తల్లిదగ్గిర కూర్చునేముందు చెవులో చెప్పాను మొదట్నుంచి చివరదాకా సీత పేరే చెప్పమన్నాను. "పోదూ నీ సలహా యెవరికీ అక్కరలేదిక్కడ" అంది. చివరికి పేరు చెప్పకోలేకపోయింది. అందుచేత తనే దొంగయింది. వాళ్ళందరుపోయి దాక్కున్నారు. "ఎక్కడి దొంగ లక్కడే గప్చిప్" అని అమ్మమ్మ. చెయ్యి తీసేసింది జానకి కళ్లు నలుపుకుంటూ బయల్దేరింది.

సీతమాత్రం ఊరుకోక "సరికే" అని గట్టిగా దీర్ఘం తీసింది మల్లిపందిరి వెనకనుంచి. జానకి హుటాహుటి మల్లిపందిరిదగ్గిరికి పరిగెత్తుకెళ్ళింది. సీతకేమీ తోచలేదు. "ఆగు, ఆగు ఉప్పదారా? పప్పదారా?" అని అడిగింది. "ఎడంవేపు పప్పదారి, కుడివేపు ఉప్పగారి నబ్బా" అని బెదిరించింది జానకిని న్యాయం పాటించాలని హెచ్చరిస్తాను. జానకి ఒక్కక్షణం ఆగి అయితే పప్పదారే అనిచెప్పి సీతకి టైమివ్వకుండానే ఉప్పదారినివెళ్ళి ముట్టుకుంది.

మిగతా అందరూ ఈలోగా తల్లిని ముట్టేసుకున్నారు. "నీ సలహా అక్కర్లేకండానే సీతను అవుటు చేశాను చూచావా?" అంది రాజ్యం నా సలహా ఉత్తి దండుగే అన్నట్టు."

"అవ్వా, అవ్వా, రాజ్యం అన్యాయం చేసింది. పప్పదారని చెప్పి ఉప్పదారినొచ్చి ముట్టుకొంది. ఈ ఆట మళ్లీ పట్టద్దూ?" అంది సీత.

"మహా - అర్జునుడు శంఖం ఊదినట్టుగానే - సరికే అన్నావే. పరిగెత్తి తప్పించుకోలేకపోయావా?" అన్నాను సీతను ఎత్తి పొడుస్తూను.

"నీకు తెలియదేమోగాని నేను పరిగెత్తానంటేనా, వీళ్లెవరూ నన్ను ముట్టుకోలేరు. తెలుసా?" అంది ఉత్తరకుమారుణ్ణి చంపి పుట్టిన దానిలా.

"తెలియదులే" అని వెటకారంగా అంటుండగానే "హాఁ" మని లగెత్తుకుంటూ వచ్చేశా రొకమగపిల్లలదండు.

నేను 'ఆఁయ్' అంటూ వాళ్ళ మీదికి, - ఆడపిల్లలు అమ్మయ్యో అంటూ లోపలికీ పోగానే ఆ ఆటల నాటకంలో ఒక అంకం ముగిసి పోయింది! ★


## ఫిల్మ్ తీసిచూడు

అపూర్వ హాస్యగ్రంధం ⅛ క్రౌను 80 పేజీలు వెల 6 అణాలు. ద్వివర్ణ ముఖచిత్రం. ఏజెంట్లు 25% కమీషన్ మినహాయించుకుని వెంటనే పైకం పంపవలెను.

రాజశ్రీ పబ్లికేషన్స్ మద్రాసు-1.

